మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 93474 45050

రంగా రెడ్డి సంపుటి : 12 సంచిక :347 ఎడిటర్: గొడిశాల సోమయ్య సోమవారం 06-05-2024 పేజీలు :4 వెల : 2రూ



## 6 గ్యారెంటీలపై
# డైలాగ్ వార్

నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్, మే 05: ఎన్నికలు సమీపిస్తున్నా కొద్ది తెలంగాణలో రాజకీయం మరింత రసవత్తరంగా మారుతోంది. నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఇటీవలి కాలంలో వ్యక్తిగత విమర్శలకు సైతం వెనుకాడటం లేదు. తాజాగా 6 గ్యారెంటీల విషయంలో కేటీఆర్‌పై సీఎం రేవంత్ తీవ్ర విమర్శలు చేయగా.. ఇప్పుడు ఆయన చేసిన కామెంట్‌నే రివర్స్ కౌంటర్‌గా వేశారు కేటీఆర్. 'రేవంత్ రెడ్డి.. చీర నువ్వు కట్టుకుంటావా? లేక రాహుల్ గాంధీకి కట్టిస్తావా?' అంటూ మాస్ కౌంటర్ వేశారు. ఈ మేరకు కేటీఆర్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.ఆదివారం నాడు కాంగ్రెస్ నిర్వహించిన జనజాతర సభకు కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసంగించిన రాహుల్ గాంధీ.. రాష్ట్రంలో మహిళలకు నెలకు రూ. 2,500 వస్తున్నాయని అన్నారు. ఈ వ్యాఖ్యలను పేర్కొంటూ.. నెలకు రూ. 2,500 ఎక్కడ ఇస్తున్నారు? చూపిస్తావా? ఇన్ని పచ్చి అబద్ధాలా? అంటూ కాంగ్రెస్ నేతలపై కేటీఆర్ ఫైర్ అయ్యారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన కేటీఆర్..

## రైతులకు మంత్రి తుమ్మల
# తీపికబురు..



నమస్తే హైదరాబాద్ : రైతులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. జొన్నల కొనుగోలులో నిబంధనలను సడలించి అన్నదాతకు మరింత వెసులుబాటు కల్పించింది. ఇప్పటి వరకు ఎకరాకు 8.85 క్వింటాళ్లను మాత్రమే మద్దతు ధరకు కొనాలన్న గరిష్ఠ పరిమితిని 12 క్వింటాళ్లకు పెంచుతూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు మార్క్‌ఫెడ్‌ను ఆదేశించినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు వెల్లడించారు. జొన్న రైతులెవరూ తొందరపడి తక్కువ ధరకు పంటను అమ్ముకోవద్దని సూచించారు.

## పద్మశ్రీ కిన్నెర మొగిలయ్యకు
# కేటీఆర్ సాయం..



నమస్తే హైదరాబాద్ : పద్మశ్రీ అవార్డు గ్రహీత, 12 మెట్ల కిన్నెర కళాకారుడు దర్శనం మొగిలయ్యకు సంబంధించిన వీడియో ఒకటి ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఆర్థిక సమస్యలతో బాధపడుతోన్న ఈ జానపద కళాకారుడు హైదరాబాద్‌లోని ఓ నిర్మాణ స్థలంలో రోజువారీ కూలీగా పని చేయడం చాలా మందిని కలచి వేసింది. తన నెలవారీ గౌరవ వేతనం ఆగిపోయిందని.. అందుకే పొట్టకూటి కోసం ఇలా కూలీపనులకు వెళ్తున్నట్లు మొగిలయ్య దీనంగా చెప్పుకొచ్చారీ వీడియోలో. నెట్టింట వైరల్ గా మారిన ఈ వీడియోపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా స్పందించారు. మొగిలయ్య కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

# ఎన్నికలు ఎప్పుడొచ్చినా విజయం బీఆర్‌ఎస్‌దే'..



నమస్తే హైదరాబాద్ : తెలంగాణ లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బస్సుయాత్ర చేపట్టారు మాజీ సీఎం కేసీఆర్. 48 గంటల తరువాత ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కేసీఆర్ వీణవంకలో పర్యటించారు. పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన సభలో తెలంగాణ ఉద్యమంపై కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఉద్యమం ఇంకా

2లో

# హామీలు అమలు చేస్తాం: రాహుల్ గాంధీ



నమస్తే హైదరాబాద్ : తెలంగాణలో లోక్ సభ ఎన్నికలు జోరందుకున్నాయి. ఈసారి అత్యధిక స్థానాల్లో గెలుపే లక్ష్యంగా అధికార కాంగ్రెస్ ముమ్మర ప్రచారం నిర్వహిస్తోంది. ఈ క్రమంలోనే.. సీఎం రేవంత్ రెడ్డి స్టార్ క్యాంపెయినర్‌గా మారి రోడ్ షోలు, బహిరంగ సభలు నిర్వహిస్తుండగా.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా రంగంలోకి దిగారు. నిర్మల్‌లో నిర్వహించిన జన జాతర సభలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సభలో ప్రసంగించిన రాహుల్.. దేశంలో రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగాన్ని మార్చడం అంటే రిజర్వేషన్లను ఎత్తివేయడమేనని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ తన మిత్రుల కోసం రూ. 16 లక్షల కోట్ల నిధులను మాఫీ చేశారంటూ రాహుల్ గాంధీ దుయ్యబట్టారు. 16 లక్షల కోట్లతో 25 కోట్ల మందికి ఉపాధి కల్పించవచ్చని రాహుల్ గాంధీ వివరించారు. తెలంగాణలో ఇచ్చిన అన్ని హామీలను కచ్చితంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణలో ఇచ్చిన హామీలను దేశమంతా అమలు చేస్తామని రాహుల్ గాంధీ చెప్పుకొచ్చారు.

# తెలంగాణలో 10 సీట్లు గెలుస్తాం'..

నమస్తే హైదరాబాద్ : తెలంగాణ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు కేంద్ర మంత్రి అమిత్ షా. సిర్పూర్ కాగజ్ నగర్లో బీజేపీ జనసభలో కాంగ్రెస్?పై కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో లోక్ సభ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే రెండు దశల పోలింగ్ ముగిసిందని.. మోదీ 100 సీట్లలో గెలిచారని చెబుతూ సెంచరీ కొట్టేశారన్నారు. మూడో దశ పోలింగ్ ముగిసే నాటికి ఈ సంఖ్య 200 దాటుతుందన్నారు. తెలంగాణలో పోలింగ్ సమయానికి బీజేపీకి 250 సీట్లు పక్కాగా వస్తాయని జోస్యం చెప్పారు. తెలంగాణలో బీజేపీకి ఓట్ల శాతం పెరిగిందన్నారు. ఈ లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలో 17 స్థానాలకు గాను 10 సీట్లు గెలుస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయాంలో 12లక్షల కోట్లు అవినీతి జరిగిందని ఆరోపించారు. దేశంలో ఎన్డీయే కూటమి, ఇండియా కూటమి మధ్య పోటీ జరుగుతోందన్నారు. ఓవైపు మోదీ, మరోవైపు రాహుల్ ఉన్నారన్నారు. మోదీ ఒక్కరోజు సెలవు తీసుకోకుండా పనిచేస్తున్నారని తెలిపారు. సెలవులు వచ్చాయంటే రాహుల్ బ్యాంకాక్ లో సేదతీరుతారని సెటైర్లు వేశారు. ఈ పదేళ్లలో అయోధ్యలో భవ్య రామ మందిరాన్ని నిర్మించామని చెప్పారు. 70 ఏళ్ళపాటు కాంగ్రెస్ కాలయాపన చేసిందని విమర్శించారు. బాల రాముడి మందిర ప్రారంభోత్సవానికి ఖర్గే, రాహుల్ లను ఆహ్వానించామని కానీ వారు హాజరుకాలేదన్నారు. తెలంగాణ కాంగ్రెస్ కు ఏటీఎంలా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్ల



ప్రభుత్వం అని విమర్శించారు. బీఆర్‌ఎస్ పాలనతో తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. ముస్లీం రిజర్వేషన్లు ఎట్టి పరిస్థితుల్లో అమలు కావన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాగానే దళితులు, ఓబీసీలు, ఆదివాసీలకు ఆ రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు. తనపై తెలంగాణ సీఎం ఫేక్ వీడియోలను సర్క్యులేట్ చేస్తున్నారని ఆరోపించారు.

# చల్లబడిన తెలంగాణ..



నమస్తే హైదరాబాద్ : రాష్ట్రంలో భానుడు భగభగలాడిపోతున్న వేళ.. వరుణుడు గెస్ట్ ఎంట్రీ ఇచ్చాడు. అది కూడా మామూలుగా కాదు.. ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులు, పిడుగులతో ఎంట్రీ ఇచ్చి వడగండ్లు కురిపించాడు. ఇప్పటికే నేటి నుంచి నాలుగైదు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలపగా.. నేడు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. దీంతో.. రాష్ట్రంలో వాతావరణం చల్లబడింది. దీంతో ఎండ వేడితో సతమతమవుతున్న ప్రజలకు కొంత ఉపశమనం దొరికినట్టయింది. ముఖ్యంగా.. జనగామ జిల్లాలో ఉరుములు, మెరుపులతో పాటు ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. శుభవార్త వచ్చి షేక్ హ్యాండ్ ఇచ్చేలోపే.. విషాదవార్త వచ్చి ఆ చెయ్యినే విరిచేసినట్టుగా.. అటు వర్షాలు వచ్చాయని ఆనందంగా ఫీలయ్యేలోపే.. పిడుగులు పడి ఇద్దరు మరణించారు.

## హామీలు అమలు చేస్తాం: రాహుల్ గాంధీ

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి మహిళ అకౌంట్లో ఏడాదికి రూ. లక్ష వేస్తామని రాహుల్ హామీ ఇచ్చారు. దేశంలోని నిరుద్యోగులను మోదీ పట్టించుకోలేదని విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఉద్యోగాన్ని హక్కుగా మారుస్తామన్నారు. కేంద్రంలోని 30 లక్షల ఖాళీలను వెంటనే భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో పోడు భూముల సమస్యను త్వరలోనే తీరుస్తామన్నారు. గత బీఆర్ఎస్ సర్కార్ ఆదివాసుల్ని సర్వనాశనం చేసిందన్నారు. ఉపాధి హామీ కింద రోజుకు రూ.400 దినసరి కూలీ ఇస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే దేశంలో కులగణన చేసి తీరుతామని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.

## ఎన్నికలు ఎప్పుడొచ్చినా విజయం బీఆర్ఎస్‌దే'..

అయిపోలేదన్నారు. తెలంగాణ పునర్నిర్మాణ ప్రక్రియ కూడా ఇంకా ముందుందని తెలిపారు. కేవలం నాలుగు అయిదు నెలల్లోనే పెద్ద ఎత్తున ప్రజా వ్యతిరేకత కూడగట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం తుది వరకు కొనసాగదన్నారు. అసెంబ్లీ ఎన్నికలు మధ్యలో వచ్చినా, షెడ్యూల్ ప్రకారం వచ్చినా ఈసారి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని చెప్పి కార్యకర్తల్లో జోష్ నింపారు. తనను నమ్మండని చెప్పారు. తెలంగాణలో ఇంకా చాలా మంచి జరగాల్సి ఉందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడానికి కారణం కాంగ్రెస్ చెప్పిన పథకాలే అన్నారు. తమకంటే ఎక్కువ లబ్ధి ఇస్తామన్నందుకే కాంగ్రెస్ గెలిచిందని ఎన్నికల ప్రచార వేదికగా వివరించారు.

## ఐ.వి.ఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ



నమస్తే హైదరాబాద్ (పాలకుర్తి ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ (ఐ.వి.ఎఫ్) అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా జన్మదిన సందర్భంగా పాలకుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు బిజ్జల సోమనాథం, కార్యదర్శి రాపాక ఉదయ్, గజ్జి చంద్రమౌళి, ఉప్పల సాయి తదితరులు పాల్గొన్నారు.

## భారత యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఆంగోత్ వినోద్ లోక్ నాయక్

### ఢిల్లీ నుంచి ఉత్తర్వులు జారీచేసిన కాంగ్రెస్ పార్టీ పెద్దలు



నమస్తే హైదరాబాద్ (హనుమకొండ ప్రతినిధి): ఎన్నో ఏళ్ళుగా కాకతీయ ఉద్యమ జీవితం నుంచి ఎన్ఐటి వరంగల్ జాతీయ నాయకత్వం వరకు, లక్ష్యం కోసం కలలు కంటూ,ప్రతి క్షణం కన్నీళ్ళతో సావాసం చేస్తూ,రాజకీయాలే శ్వాసగా ఎన్నో విమర్శలు,ఎన్నో అవమానాలు, మరెన్నో ప్రశంసలతో, లక్ష్యం కళ్ళ ముందు కనపడిన ప్రతిసారీ చిరునవ్వుతో కష్టాలను ప్రేమిస్తూ, బాధను గుండెల్లో దాచుకుని చేస్తున్న ప్రయాణంలో నన్ను ప్రతి క్షణం వెన్ను తట్టి, పోరాటం వైపు నడిపిస్తూ కాంగ్రెస్ పార్టీ అనుబంధ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నా నియామకానికి సహరించిన నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి గారికి మరియు,ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు

## బి ఆర్.యఎస్ పార్టీ శ్రేణులతో సమావేశమైన కార్పొరేటర్ సుంకరి మనిషా శివకుమార్



నమస్తే హైదరాబాద్ (హనుమకొండ ప్రతినిధి ):వరంగల్ మహానగర పాలకసంస్థ 16వ డివిజన్ పరిధిలోని గరీబ్ నగర్,కీర్తినగర్, జాన్ పాక భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులతో సమావేశమై పార్టీ పార్లమెంట్ అభ్యర్థి మారపల్లి సుధీర్ కుమార్ గెలుపు కోసం మాజీ ఎంఎల్ఏ చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం ఆయా గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించాలని దిశా నిర్దేశం చేసిన స్థానిక కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ఈ కార్యక్రమంలో 16వ డివిజన్ పార్టీ అధ్యక్షుడు పోగుల.సంజీవ,మండల మహిళా అధ్యక్షురాలు కొండ.రాధ,ఆయా గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వివిధ అనుబంధ కమిటీల అధ్యక్ష కార్యదర్శులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## పీర్జాదిగూడ 2వ డివిజన్ కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న తోటకూర వజ్రేష్ యాదవ్,మలిపెద్ది సుధీర్ రెడ్డి

### కార్పొరేటర్ సుభాష్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరిన నాయకులు,మహిళలు,యువకులు




మేడ్చల్ జిల్లా ,మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో రోజురోజుకు కాంగ్రెస్ పార్టీ లోకి వలసల జోరు కొనసాగుతుంది. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ కార్పొరేటర్ సుభాష్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి సహకారంతో డివిజన్లోని వివిధ కాలనీల నాయకులు,మహిళలు యువకులు సుమారు 250 మంది బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి,మాజీ గ్రంథాలయ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి,డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కార్పొరేటర్లు అమర్ సింగ్, శశిరేఖ బుచ్చి యాదవ్, సీనియర్ నాయకులు బుచ్చి యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ముఖ్య అతిథులు మాట్లాడుతూ సంవత్సరాలుగా ప్రజలకు సేవ చేస్తూ అంచలంచెలుగా ఎదిగిన సుభాష్ నాయక్ ప్రజా శ్రేయస్సు కోసం,డివిజన్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభ పరిణామం అని, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం సుభాష్ నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన దక్షిత,




సంక్షేమ పథకాలు నచ్చాయని ముఖ్యంగా రెండవ డివిజన్ అభివృద్ధికి, తనను ఆదరించి కార్పొరేటర్ గా గెలిపించిన ప్రజలకు సంక్షేమ ఫలాలు అభివృద్ధి అందించాలని ఏకైక లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీలో చేరానని, నిరంతరం శక్తివంచన లేకుండా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తానని కార్పొరేటర్ సుభాష్ నాయక్ అన్నారు. ఇప్పటివరకు రెండవ డివిజన్ ని రెండున్నర కోట్ల రూపాయలతో సిసి రోడ్లు నిర్మించి అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చానని తెలిపారు ఈ కార్యక్రమంలో పాశం రాజు,సుక్క జయేందర్,బొట్టు మించి సునీల్, జయరాం,రెండో డివిజన్ పంచవటి కాలనీ సౌత్ అధ్యక్షులు నరసింహారావు,కార్యదర్శి సుబ్బారావు,మొత్తం కాలనీవాసులు సూర్యోదయ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి వెంకట రెడ్డి ,మాధవరావు,వేణు రాథోడ్ , రమణారెడ్డి,మొత్తం కాలనీవాసులు ధరణి కాలనీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి తండా శ్రీనివాస్ మహిళా నాయకురాలు పరమేశ్వరి శ్రీనివాస్ సునీత రెడ్డి,అహల్య పార్టీలో చేరడం జరిగింది.అలాగే బాపూజీ నగర్ నుండి యాదగిరి అధ్యక్షులు,వెంకటేష్ యాదయ్య, కిష్టయ్య, యాదమ్మ అనిత దాదాపుగా 80 మంది బాపూజీ నగర్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.అలాగే సుదర్శన్ కాలనీ నుండి నాగేశ్వరరావు వీరన్న వీరాచారి, శ్రీ సాయి నగర్ కాలనీ ఈస్ట్ నుండి అధ్యక్షులు ఉపేందర్,ప్రధాన కార్యదర్శి నవీన్ రెడ్డి,సురేందర్ సత్తనారాయణ తదితరులు, పంచవటి కాలనీ నుండి ఆంజనేయులు,ఉమామహేశ్వరరావు, రామ్మూర్తి,నరసింహ,తదితరులు.కమలానగర్ కాలనీ నుండి మాజీ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, శంకర్, సురేష్ ,సుధాకర్ పాల్గొనడం జరిగింది భరణి కాలనీ నుండి ప్రధాన కార్యదర్శి తండా శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేణు,మనోహర్, చంద్రశేఖర్ మోహన్ రెడ్డి నిరంజన్ బద్రి నాయక్,కిషన్ నాయక్,రామ్మోహన్,శ్రీనివాస్, రవికుమార్ తదితరులు పార్టీలో చేరారు.

## ఖాళీ అవుతున్న బీఆర్ఎస్




నమస్తే హైదరాబాద్ (పాలకుర్తి ప్రతినిధి): ఆదివారం రోజు పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని,ఝున్సీరెడ్డి ఆధ్వర్యంలో మంచుప్పుల గ్రామ తాజా మాజీ సర్పంచ్ బొమ్మగాని కొమురయ్య, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు వనమాల సోమనాథం, మాజీ వార్డు సభ్యులు ఊదరి యాదలక్ష్మి ఉపేందర్,వనమాల శ్రీనివాస్, కల్పగిరి సోమయ్య, పూజరి బుచ్చయ్య, యాదవ సంగం అధ్యక్షులు వక్కల సమ్మయ్య మరియు బీఆర్ఎన్ గ్రామ పార్టీ సీనియర్ నాయకులు,బీఆర్ఎస్ పార్టీనీ విడిచి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఇట్టి కార్యక్రమం లో మంచుప్పుల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శి , పార్టీ యువజన నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో మామిడి తోటలు నష్టం



నమస్తే హైదరాబాద్ (పాలకుర్తి ప్రతినిధి): పాలకుర్తి మండలం వావిలాల గ్రామంలో ఈదురు గాలులతో దొంగరి సత్తయ్యకు చెందిన 15 ఎకరాల మామిడి తోటలో మామిడికాయలు నేలరాలడంతో రూ 3లక్షల నష్టం వాటిల్లింది. ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని రైతు సత్తయ్య కోరారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

### ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావు



నమస్తే హైదరాబాద్ (హనుమకొండ ప్రతినిధి) వరంగల్ మహా నగర పాలక సంస్థ 40 వ డివిజన్ లో పార్లమెంట్ ఎన్నికల వేళ బిఆర్ఎస్ పార్టీ కి బిగ్ షాక్ తగిలింది. ఆ డివిజన్ కు చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్మెట్ట కుమారస్వామి, వనం మధు, గుడిమెళ్ల రాజు, ఆవునూరి రాంమూర్తి, ఎండి అజ్మీర్ లు కొండా దంపతుల సమక్షంలో, మాజీ కో ఆప్షన్ సభ్యురాలు బత్తిని వసుందర,అఖిల్ గౌడ్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీదర్ రావు గారు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.. ఈ కార్యక్రమం లో బెజ్జం కుమారస్వామి, బత్తిని శ్యామ్, నవీన్, చందు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా. సుధీర్ కుమార్ కు మద్దతు ప్రకటించిన రిటైర్డ్ ఉద్యోగులు



(నమస్తే హైదరాబాద్ హనుమకొండ ప్రతినిధి):బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డా. సుధీర్ కుమార్ కే మా మద్దతు అని కడిపికొండకు చెందిన యూనికాన్ ఆర్గాన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రిటైర్డ్ ఉద్యోగులు తెలిపారు. వారు ఆదివారం రోజున బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి చేరుకొని వారి మద్దతును మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ కి తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురుతుందని భరోసా ఇచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు ఎన్నో రకాల లబ్ధి చేకూరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఈగ మల్లేశం, అధ్యక్షుడు సాధినేని సుధాకర్, ప్రధాన కార్యదర్శి తంగళ్లపల్లి రాంచ%శీ%దర్, వైస్ ప్రసిడెంట్ నీలం. బాలరాజు, డైరెక్టర్ రామంచ చేరాలు, శ్రీపతి సారయ్య, గట్ల బిక్షపతి, చారి అడిచెర్ల సదానందం, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఇండియా కూటమి(కాంగ్రెస్)కి సిపిఐ (యంయల్) లిబరేషన్ మద్దతు

–రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా



నమస్తే హైదరాబాద్ (పాలకుర్తి ప్రతినిధి): లోక్ సభ ఎన్నికల్లో ఇండియా కూటమికి మద్దతు ఇస్తున్నట్లు సిపిఐ (యంయల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా తెలిపారు. ఆదివారం రమేష్ రాజా మీడియాతో మాట్లాడుతూ... దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీని అమలు చేస్తూ ఫాసిస్టు విధానాలను అమలు చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని మూడోసారి అధికారంలోకి రాకుండా నిలువరించేందుకు ఇండియా కూటమి ఏర్పడిందని, దేశవ్యాప్తంగా ఇండియా కూటమి భాగస్వామ్యపక్షాలను గెలిపించాలని అన్నారు. కేంద్రంలో ఇండియా కూటమిని ఏర్పాటు చేయడంలో సిపిఐ (యంయల్) లిబరేషన్ కీలకపాత్ర పోషించిందని, అందులో భాగస్వామ్య పార్టీగా బిజెపిని ఓడించేందుకు కృషి చేస్తుందన్నారు. బీహార్, జార?ండ్ రాష్ట్రాలతో పాటు బలమైన కేంద్రాలలో పోటీ చేస్తూ మిగిలిన రాష్ట్రాల్లో ఇండియా కూటమి పార్టీలైనా కాంగ్రెస్, వామపక్షాలు, లౌకికశక్తులకు తమ పార్టీ మద్దతిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనూ 17 పార్లమెంటు సీట్లతో పాటు కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను బలపరుస్తుందని, మతతత్వ బిజెపి, ఎంఐఎం, అవకాశవాద బిఆర్ఎస్ పార్టీలను ఓడించాలని లిబరేషన్ పార్టీ తెలంగాణ ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తుందన్నారు. బిజెపి గెలిస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తుందని, మనుస్మృతి ఆధారంగా పరిపాలన చేస్తుందని, అందుకే 400 సీట్లు గెలిపించాలని కోరుతుందని తెలిపారు. రాజ్యాంగాన్ని రక్షించడం కోసం, ప్రజాస్వామ్యాన్ని గెలిపించడం కోసం, దేశ సమగ్రతను సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడం కోసం ఇండియా కూటమిని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను బిజెపి ప్రభుత్వం నాశనం చేసిందని, అవినీతి నిరుద్యోగం, ధరలు పెరిగి పోయాయని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలపై దాడులు పెరిగాయని, మహిళలకి రక్షణ లేదని అన్నారు. కార్మిక చట్టాలు రద్దు చేసి లేబర్ కోడ్ లను, వ్యవసాయక నల్ల చట్టాలను తీసుకువచ్చిందని, పౌరసత్వం అమలు పేరుతో ప్రజల్లో మత చీలిక తీసుకువస్తున్నారని, దేశాన్ని తిరోగమనం వైపు తీసుకు వెళుతున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దేదించాలని రమేష్ రాజా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# బీసీ జర్నలిస్టుల సమావేశం విజయవంతం చేయాలి



కూకట్ పల్లి,(నమస్తే హైదరాబాద్): బి.సి జర్నలిస్టుల సమావేశం 7-5-24 తేదీన లకిడికపూల్ సెంట్రల్ కోర్ట్ హెూటల్ లో నిర్వహించబడుతుందని సీనియర్ జర్నలిస్ట్ శిల్వేరి శ్రీశైలం ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షులు డా.కే లక్ష్మణ్ హాజరవుతారని తెలిపారు. సమాజాన్ని ప్రభావితం చేసే మేధావి వర్గమైన జర్నలిస్టులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ పరిస్థితులను అధిగమించడానికి జర్నలిస్టుల సమస్యలపై చర్చించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉన్నటువంటి పరిస్థితుల్లో సమాజంలో బీసీ జర్నలిస్టుల పాత్ర, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేందుకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి బీసీ జర్నలిస్టులు హాజరై జయప్రదం చేయాలని సిల్వేరి శ్రీశైలం కోరారు.

# సాయుధ పోరాట స్పూర్తితో కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల వలె పని చేయాలి



నమస్తే హైదరాబాద్ పాలకుర్తి (ప్రతినిధి):కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు దేశానికే ఆదర్శం కావాలని కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు కనకం రమేష్ ప్రజలకు పిలుపునిచ్చారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు ఆదివారం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు మునిగల రవీంద్ర, కొండపాక కృష్ణ లతో కలిసి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పాలకుర్తి నియోజకవర్గం అండగా నిలిచిందన్నారు. నిజాం నవాబుల దొరల దౌర్జన్యాలను మట్టుబెట్టడంలో ఈ ప్రాంత ప్రజలు ధైర్య సాహసాలతో నడుం బిగించారని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్పూర్తితో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుని వలె పనిచేసే పార్లమెంటు ఎన్నికల్లో కడియం కావ్య విజయానికి శ్రీకారం చుట్టాలని ఆకాంక్షించారు. 2023 అసెంబ్లీ ఎన్నికలు ప్రస్తుత పార్లమెంటు ఎన్నికలకు పునరావృతం కావాలని తెలిపారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి తోడుగా కడియం కావ్య అండగా ఉంటుందని, పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య ప్రత్యేక దృష్టి పెడతారని తెలిపారు. 2023 నవంబర్లో జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి విజయం సాధించడంతో పాలకుర్తి నియోజకవర్గానికి నియంత పాలన నుండి విముక్తి కలిగిందని తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ను ప్రజలు ఛీదరించుకున్న తీరు మారలేదని విమర్శించారు. పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి ఓటు వేస్తే ప్రజాస్వామ్యానికి ప్రమాదమని తెలిపారు. రిజర్వేషన్ల రద్దు, రాజ్యాంగం రద్దు కోసం బిజెపి కుట్ర చేస్తుందని తెలిపారు. బిజెపికి ఓటు వేస్తే భావితరాల భవిష్యత్తును నాశనం చేసిన వారమవుతామని తెలిపారు. కుల, మతాల మధ్య చిచ్చుపెట్టే బిజెపిని, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టిన బీఆర్ఎస్ ను ప్రజలు మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో తమ ఓటు హక్కుతో బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా నాయకులు చెరుకు చంద్రశేఖర్, బండి మధుసూదన్, చింత జోసెఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సునావత్ హరిలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు ఖాయం

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుగులోతు రాజేందర్ నాయక్



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు. దేవరుప్పుల మండలంలోని పెద్ద తండా గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుగులోతూ రాజేందర్ నాయక్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడంతో ప్రజలలో జోష్ పెరిగిందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీని పక్కకు పెట్టి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని తెలిపారు. అదేవిధంగా ఉత్సాహంలో వరంగల్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించుకోవాలని హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ మెజార్టీతో వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య ను గెలిపించాలని కోరిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుగులోతు రాజేందర్ నాయక్ .

# కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

ఎమ్మెల్యే మందుల సామెల్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మే 5: కాంగ్రెస్ తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే మందుల సామేల్అన్నారు. మండల పరిధిలోని వెంపటి గ్రామ తాజా మాజీ సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ గౌడ్ తో పాటు బీఆర్ఎస్ కార్యకర్తలు ఆదివారం ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలు తిరిగి ఇందిరమ్మ రాజ్యం రావాలని కోరుకుంటున్నారని అన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఈ ప్రాంత బిడ్డ చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. గ్రామంలో అందరు కలిసికట్టుగా ఉంటూ గ్రామ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చెవిటి వెంకన్న యాదవ్, మహిళా జిల్లా కమిటీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, జిల్లా నాయకులు కిషన్ రావు,రేతినేని శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, యమగాని బిక్షం,వెంపటి గ్రామ శాఖ అధ్యక్షులు సగ్గం నర్సయ్య, సింగిల్ విండో డైరెక్టర్ పులుగుజ్జ యాకయ్య, మాజీ వార్డు సభ్యులు చిటుపాక శ్రీనివాస్, కిరణ్, చిర్ర నరేష్, ఏర్పుల మహేష్, పుల్లూరు సాగర్ తో పాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గృహకల్ప లో ప్రచారం జోరు పెంచిన బిఆర్ఎస్ పార్టీ



పోచారం మే 5 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ పరిధి లోని రాజీవ్ గృహకల్పలో మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపుకై కౌన్సిలర్లు బైరు హిమ ఐలయ్య కురుమ,మెట్టు బాల్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులు,బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో కలిసి గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని మరొకసారి మాయ మాటలు చెప్పి మల్కాజిగిరి పార్లమెంటులో గెలవాలని చూస్తుందని ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి మల్కాజ్గిరి పార్లమెంటులో ఎంపీగా గెలిచి ఏనాడైనా నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడలేదు,గెలిచిన తర్వాత నియోజకవర్గంలో ఎక్కడ కూడా కనిపించలేదు, అధికారం కోసం అడ్డగోలుగా హామీలు ఇచ్చి ఏ హామీలు నెరవేర్చలేదు, మళ్లీ ఇప్పుడు కొత్తగా ఎక్కడికి వెళితే అక్కడ దేవుళ్ళ మీద ఒట్లు వేసి ఓట్లు అడుగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో నీటి సమస్యలు కరెంటు సమస్యలు మొదలైనాయి అని రాష్ట్రంలో ప్రజలు రైతులు ఇబ్బందికి గురి అవుతున్నారని, సంక్షేమ పథకాలు అమల్లో బిఆర్ఎస్ పార్టీకి ఒక చరిత్ర ఉంది దానిని ఎవరు చరపలేరు అని అన్నారు. తెలంగాణ పక్షాన తెలంగాణ గొంతును పార్లమెంటులో వినిపించాలన్న రాష్ట్రంలో ప్రతి పార్లమెంటులో బిఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలని అలాగే మల్కాజిగిరి పార్లమెంటు ప్రజలంతా కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డి ని గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్జీకే దేవాదాయ శాఖ అధ్యక్షులు బైరు ఐలయ్య కురుమ, తెలంగాణ ఉద్యమకారులు కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి,లక్కాకుల నారాయణ, తులసి రామ్ చందర్,ఆరో వార్డు అధ్యక్షులు మధు, 9వ వార్డు అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, తొమ్మిదో వార్డ్ మహిళ అధ్యక్షురాలు దీప్తి రెడ్డి, కార్యదర్శి విగ్నేష్, పదో వార్డు అధ్యక్షులు యాది ముదిరాజ్, జానీ,చలపతి,సంతోష్, బిఆర్ఎస్ కార్యకర్తలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# బి ఆర్ ఎస్ పార్టీ గెలుపు కై ఇంటింటి ప్రచారం చేపట్టిన కౌన్సిలర్ కొమ్మగొని రమాదేవి మహిపాల్ గౌడ్



ఘట్కేసర్ మే 5 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపాలిటీ, ఎన్ఎఫ్సి నగర్ రెండవ వార్డ్ కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్ గౌడ్ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయము ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. రమాదేవి మాట్లాడుతూ 60 ఏళ్ల పోరాటం తెలంగాణ రాష్ట్ర సాధనకు తన ప్రాణాలను సహితం లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత మన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ది. తెలంగాణ రాష్ట్రాన్ని దేశమే గర్వించే విధంగా నిలిపిన ఘనత మన కెసిఆర్ ది , అన్ని రంగాలలో ఎన్నో అభివృద్ధి పనులు, కరెంటు కొరత లేకుండా, నీటి కొరత లేకుండా, రైతుబంధు, రైతు బీమా, సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ్ లక్ష్మీ, ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాలను పెట్టి పదేళ్లలో ప్రజలను సంతృప్తిపరిచారు.కెసిఆర్ ఆశీర్వదించి పంపిన ,మధుర చారిటబుల్ ట్రస్టు ద్వారా సేవలందించిన ప్రజా సేవే లక్ష్యంగా ఉన్న రాగిడి లక్ష్మారెడ్డిని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించుకోవాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో 2వ వార్డ్ బిఆర్ఎస్ ప్రెసిడెంట్ జనగామ యదగిరి రావు, మాజీ సర్పంచ్ స్టీవెన్, మాజీ వార్డు సభ్యులు వడ్లకొండ శివయ్య, వసల్లా శివ రామచంద్రం, బండాల ప్రేమలత, పందిరి శశికళ, మాధవి పాల్గొన్నారు

## ఘట్కేసర్ మున్సిపల్, ఎదులాబాద్ గ్రామంలో 2వ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన పోలీసులు



మేడ్చల్ జిల్లా..పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో మరియు ఎదులాబాద్ గ్రామంలో సమస్యాత్మకమైన ప్రాంతాలో పోలీసులు 2వ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు, లొంగకుండా, ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని, ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ సిఐ సైదులు కోరారు. ఈ ఫ్లాగ్ మార్చ్లో ఎస్.ఐ లు రాము నాయక్,శేఖర్, శ్రీకాంత్, పోలీసు బలగాలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ..

## కాంగ్రెస్ పార్టీలో చేరిన గొట్టిపర్తి ఎంపీటీసీ కేతిరెడ్డి లతా విజయకుమార్ రెడ్డి

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మే 5: తుంగతుర్తి మండలంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగులుతూనే ఉంది. ఇటీవల తుంగతుర్తి సింగల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు కాంగ్రెస్ పార్టీలో చేరగా ఆదివారం మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామానికి చెందిన ఎంపిటిసి కేతిరెడ్డి లతా విజయ్ కుమార్ రెడ్డి తన అనుచరులతో కలిసి మూకుమ్మడిగా బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే మందుల సామేలు సమక్షంలో గ్రామ శాఖ అధ్యక్షులు చిలకల వెంకన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని తెలిపారు.ఎమ్మెల్యే సామెల్ మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం అని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చని బీజేపీ పార్టీకి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలవబోతున్నారని ధీమా



వ్యక్తం చేశారు. గ్రామంలో కొత్త, పాత అనే తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, మహిళా కమిటీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్,జిల్లా నాయకుల కిషన్ రావు, రేతినేని శ్రీనివాసరావు, గుడ్ల వెంకన్న,తుంగతుర్తి మండల పార్టీ ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, మాజీ సర్పంచ్ చందా వెంకన్న, వార్డు సభ్యులు కోతి యాకయ్య, అందె పరుశురాం, చింతకుంట్ల పరమేష్,శ్రీను, నగేష్ ,నిమ్మల రామచంద్రు, మధు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలను పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి



మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలంలో, పలు గ్రామాల్లో, అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి,కమర్షియల్ షెడ్లు,బహుళ అంతస్తుల భవనలను సంబంధిత గ్రామ పంచాయతీల నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా కనీస భద్రత ప్రమాణాలు పాటించకుండా, అక్రమ నిర్మాణలు చేస్తున్నారు అక్రమార్కులు. ముఖ్యంగా చౌదరిగూడ గ్రామ పంచాయతీ పరిధి హెచ్.పీ పెట్రోల్ పంపు పక్కన భారీ అక్రమ షెడ్డు నిర్మాణం జరుగుతుంది. సంబంధిత గ్రామ పంచాయతీ సెక్రటరీ అటు వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు, మాముళ్ళ మత్తులో మునిగి తేలుతున్నారు, అక్రమ నిర్మాణాదారులకు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు, మరోవైపు అక్రమ నిర్మాణాదారులు మాత్రం ప్రస్తుత అధికార పార్టీ నేతలు, మంత్రులు, ఎం.ఎల్.సి, ఎమ్మెల్యేల పేర్లు చెపుతూ ఇటు అధికారులను అటు సామాన్య జనాన్ని భయ బ్రాంతులకు గురిచేస్తూ, అక్రమ నిర్మాణాలను జోరుగా కొనసాగిస్తున్నారు. ఎది ఏమైనప్పటికీ ప్రభుత్వ ఆదాయానికి గండీ కొడుతున్న అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు ..

## వర్గీకరణ జరగాలంటే కేంద్రంలో బిజెపి రావాలి



నమస్తే హైద్రాబాద్ తిరుమలగిరి ఎస్సీ వర్గీకరణ తోనే మాదిగల అభివృద్ధి సాధ్యమని వర్గీకరణ జరగకుండా ఇంకా ఎన్నేళ్లు రాజకీయ పార్టీలకు ఓట్లేసి గెలిపించిన మాదిగల బతుకులు మారవని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జ్ కందుకూరి సోమన్న మాదిగ తెలిపారు ఆదివారం ఉదయం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ నగర్ కాలనీలో 13వ వార్డులో బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు ఈ ప్రచార కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొనీ ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రిజర్వేషన్ల వల్ల మాదిగలకు గతంలో తీవ్ర అన్యాయం జరిగిందని. కేవలం వర్గీకరణ జరిగిన 4 .సంవత్సరాలు కాలం మాత్రమే మాదిగ విద్యార్థులకు 22 వేల ఉద్యోగ అవకాశాలు వచ్చాయని. తెలిపారు. రాబోయే రోజుల్లో ఎస్సీ వర్గీకరణ సాధించుకుంటేనే మాదిగ. మాదిగ ఉపకులాల ప్రజలకు విద్య ఉద్యోగ సంక్షేమ రాజకీయ రంగంలో జనాభా నిష్పత్తి ప్రకారంగా సరైన వాటా లభిస్తుందని తద్వారా మాదిగల పేదరికం అసమానతలు తొలగిపోతాయని తెలిపారు. వర్గీకరణ చేయకుండా 10 సంవత్సరాలు మాదిగల్ని నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని మాదిగ వాడల్లో పూర్తిగా బహిష్కరించాలని తెలిపారు.లిప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల్లో. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ జనాభాలో అత్యధిక శాతం జనాభా గల మాదిగలకు ఒక్కఎంపీ సీటు కూడా ఇవ్వకపోవడం కాంగ్రెస్ పార్టీకి సిగ్గుచేటని తెలిపారు.. తెలంగాణలో మాదిగల అస్తిత్వాన్ని రాజకీయ ఉనికిని ప్రశ్నార్థకం చేస్తున్న కాంగ్రెస్ ను పూర్తిగా మాదిగలు రాజకీయ సమాధి చేయాలని విజ్ఞప్తి చేశారులిభారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిజెపి పార్లమెంట్ అభ్యర్థులకు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి మన భువనగిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి. బూర నర్సయ్య గౌడ్ ను అఖండ మెజారిటీతో గెలిపించాలని తెలిపారులిఈ కార్యక్రమంలో. ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీను మాదిగ.ఎమ్మార్పీఎస్ తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులు పడిశాల ప్రశాంత్ మాదిగ.వికలాంగుల కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు. వేములవెంకన్న. తిరుమలగిరి టౌన్ ఇన్చార్జి కందుకూరి మహేష్.కందుకూరి మల్లయ్య కందుకూరి యాదగిరి. వంగాల పరుశరాములు. చుక్క నాగార్జున్. కొంగరి సోమ్మల్లు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పడి గేదె మృతి

ప్రభుత్వ ఆదుకోవాలి గోలి కృష్ణారెడ్డి



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) ఆదివారం ఉరుములు మెరుపులతో కూడిన వర్షానికి దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన రైతు గోలి కృష్ణారెడ్డి వ్యవసాయం బాయి వద్ద పిడుగు పాడి గేదె మృతి చెందింది. విషయం తెలుసుకున్న రైతు వ్యవసాయ బాయి దగ్గరికి వెళ్లి మృతి చెందిన గేద వద్ద కన్నీరు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా గోలి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉరుములు మెరుపులతో కురిసిన వర్షాలకు పిడుగు పడింది పశువుల కొట్టంపై పిడుగు పడటంతో గేదె అక్కడికక్కడే మృతి చెందింది గేదె విలువ సుమారు 70 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. పిడుగు పడిన గేదె మృతి చెందినందుకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని బాధితులు కోరుతున్నారు

## ధర్మసాగర్ ఎస్బిఐ బ్యాంకు లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఖాతాదారులు



నమస్తే హైదరాబాద్ : (ధర్మసాగర్ )ధర్మసాగర్ మండలం స్థానిక ధర్మసాగర్ ఎస్బిఐ బ్యాంకులో కస్టమర్లను ఎస్బిఐ మేనేజర్ స్టాఫ్ నీచంగా చూస్తున్నారని ఒక ఎస్బిఐ బ్యాంక్ కస్టమర్ తన ఖాతాలో డబ్బులు వేయడానికి వెళితే అక్కడ ఉన్నటువంటి స్టాఫ్ అకౌంట్ బుక్ నంబరు చూసి ఇది చెల్లదని ఏటీఎం కార్డు పిన్కోడ్ నెంబర్ చెప్తే సరిపోతుందని అన్నారు అదేవిధంగా తిరిగి ఇంటికి వెళ్ళినటువంటి ఆ కస్టమర్ ఏటీఎం కార్డు పిన్కోడ్ నెంబర్ చెప్పగానే డబ్బులు తన అకౌంట్లో పడేటట్లు చేశారు. అదే విధంగా ఈరోజు ఆ వ్యక్తి బ్యాంకులో డబ్బులు వేస్తామని అనుకోని 50 కిలోమీటర్ల నుండి ఎస్బిఐ బ్యాంకుకుహొ ఏటీఎం కార్డు పట్టుకొని డబ్బులు పట్టుకొని శనివారం బ్యాంకు కు వెళ్ళగా అక్కడున్నటువంటి ఆ బ్యాంకు కంప్యూటర్ ఆపరేటర్ ఇప్పుడు బ్యాంకు అకౌంట్ నెంబర్ చెప్పాలి ఏటీఎం కార్డు పనిచేస్తలేదు అని అంటూ కస్టమర్నీ ఇబ్బంది పెట్టాడుహొఈ విధంగా చాలామంది కస్టమర్లను బ్యాంకు సిబ్బంది ఇబ్బందులకు గురి చేస్తున్నారనీ హొఅదే విషయం బ్యాంకు మేనేజర్ దగ్గరికి వెళితే మేనేజర్ కూడా సరైన సమాధానం ఇవ్వకుండా సర్వర్ పని చేస్తలేదని చెప్పారు హొఆ సమయములో కస్టమర్ ఈ సర్వరు పొద్దునుంచి పనిచేస్తా లేదా ఎప్పుడి నుండి పని చేస్తలేదు సర్వర్ పని చేయలేదని విషయం మీకు ఎప్పుడు తెలిసింది అని అడగగా మేనేజర్ సరైన సమాధానం చెప్పకుండా తన స్టాఫ్ తో పని చేయించకుండా కస్టమర్లపై దుర్భాషలాడుతున్నారు ఈ విషయంపై బ్యాంకు ఉన్నతాధికారులు స్పందించి కస్టమర్లకు సరైన సేవలు అందించలేని ఈ ఎస్బిఐ మేనేజర్ తో పాటు ఆ స్టాఫ్ ను వేరే ప్రాంతానికి ట్రాన్స్ఫర్ చేయవలసిందిగా కస్టమర్లు కోరుతున్నారు

## క్యామ మల్లేష్ యాదవ్ ను ను అత్యధిక మెజరిటీతో గెలిపించాలి



నమస్తే హైద్రాబాద్ తిరుమలగిరితుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే .గాదరి కిషోర్ కుమార్ అదేశానుసారం భువనగిరి పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్ ను గెలిపించాలని కోరుతూ తిరుమలగిరి మండల పరిధిలో చతాటిపాముల గ్రామం లోఇంటి ఇంటి ప్రచారం లో భాగంగా పాల్గొన్న తిరుమలగిరి మండల ముఖ్య నాయకులు , కార్యకర్తలు . ఈ సందర్భంగాపార్టీ కారు గుర్తుకి ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ప్రచారం నిర్వహించి అభ్యర్థించారు.. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్ రెడ్డి మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్ తో పాటు పలువురు పాల్గొన్నారు

## సింగరాజుపల్లి లో బిఆర్ఎస్ పార్టీ గ్రామ సన్నాహక సమావేశం నిర్వహించిన పల్ల సుందర్ రాంరెడ్డి



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ సన్నాహక సమావేశం మేకపోతు నరసింహులు గౌడ్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పల్ల సుందర్ రాంరెడ్డి మాట్లాడుతూ. ఇట్టి సమావేశంలో 8-5-2024 నా సింగరాజుపల్లి ఎంపీటీసీల పరిధిలో జరగబోయే మీటింగు గురించి దిశా దశ నిర్దేశించడం జరిగిందని తెలిపారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని 13న జరగబోయే ఎంపీ ఎన్నికల గురించి ప్రసంగిస్తారు . ఇట్టి సన్నాహక సమావేశంలో పిఎసిఎస్ చైర్మన్ లింగాల రమేష్ రెడ్డి, మండల వైస్ ఎంపీపీ కత్తుల విజయకుమార్, గ్రామ ఇంచార్జ్ జోగు సోమనసయ్య, మండల వివిధ హోదాల్లో పనిచేస్తున్న ముఖ్య నాయకులు, మాజీ సర్పంచులు గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి రైతు కోనేటర్ మాజీ ఉప సర్పంచ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు,

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9347445050,RNI APTEL/2012/45237..